జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 25-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 134 పేజీలు: 8 వెల: రూ.7



* కార్గో సర్వీసులు నడుపుతున్న ప్రైవేటు ట్రావెలర్స్
* ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆపరేటర్లు
* నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడ్లతో నడుపుతున్న సర్వీసులు
* లోపల ప్రయాణికులు.. పైన పరిమితికి మించి లగేజీ
* ఆర్టీసీ కార్గోకు భారీ నష్టం
* కొందరు పోలీస్, ఆర్టీఏ, జీఎస్టీ అధికారులకు నెలవారీ మామూళ్లు

# ప్రైవేట్‌కు కాసులు..
# ఆర్టీసీకి లాసులు

టెక్కలి/శ్రీకాకుళం క్రైం, సెప్టెంబర్ 24 (వార్త): ప్రైవేట్ బస్సులు.. కార్గో సర్వీసులను తలపిస్తోంది. ప్రైవేట్ ట్రావెలర్స్ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. బస్సులోపల ప్రయాణికులు.. పైన భారీగా లగేజీతో తిప్పుతూ కాసులు చేసుకుంటున్నారు. గ్రామాల్లో చిన్న చిన్న వాహనాలు అధిక లోడ్లతో తిరిగితే కేసులు నమోదు చేసే పోలీసులు కూడా కనీసం ప్రైవేట్ బస్సులపై దృష్టి పెట్టడం లేదు. ఆర్టీఓ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదు. జీఎస్టీ అధికారులు సైతం తనిఖీలు చేయడం లేదు. హైదరాబాద్, విజయవాడ నుంచి శ్రీకాకుళం జిల్లాకు నిత్యం పెద్దఎత్తున ప్రైవేట్ బస్సులు నడుస్తున్నాయి. ఒక్కో బస్సు టాప్‌ను చూస్తే పెద్దపెద్ద లగేజీలతో వెళుతున్నాయి. అసలు వాటిలో ఏముందో కూడా ఎవరూ తనిఖీ చేసిన దాఖలాలు లేవు. తరలిస్తున్న సరుకులకు బిల్లులు ఉన్నాయా లేదా కూడా సంబంధిత అధికారులు పరిశీలించడం లేదు. గతంలో విజయవాడ నుంచి శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటకు పెద్ద ఎత్తున బంగారం ఓ ప్రైవేట్ ట్రావెలర్ బస్సులో తీసుకువస్తుండగా పట్టుబడిన విషయం తెలిసిందే. ప్రైవేట్ బస్సుల్లో అక్రమ రవాణాపై ఆయా శాఖల అధికారులు మౌనం దాల్చడం వల్ల ప్రభుత్వానికి రావలసిన భారీ ఆదాయం గండిపడుతోంది. అలాగే ప్రయాణికులను తీసుకెళ్లవలసిన బస్సులు టాప్ విభాగంలో అధిక లోడ్లు వెళ్లడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణాలకే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. బస్సు హైటుకు మించి టాప్ విభాగంలో సరుకులు అక్రమ రవాణా జరుగుతున్న కనీసం పట్టించుకోకపోవడం వల్లే జిల్లాలోని పలుచోట్ల విద్యుత్ వైర్లకు తాకి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కొందరు పోలీస్, ఆర్టీఏ, జీఎస్టీ అధికారులకు నెలవారీ మామూళ్లు అందుతుండడంతో అటువైపు సంబంధిత శాఖలు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇక ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏపీఎస్‌ఆర్టీసీలో కొత్తగా ప్రవేశపెట్టిన కార్గో సర్వీస్ మంచి ఆదాయాన్ని తెచ్చిపెడుతుంది. ఈ నేపథ్యంలో అనధికారికంగా తిరుగుతున్న ప్రైవేటు బస్సులు కార్గోలను తలపిస్తూ వస్తువులను అక్రమ రవాణా చేయడం వల్ల ఆర్టీసీ ఆదాయానికి పెద్ద ఎత్తున గండిపడుతోంది. ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లోనే అధిక లోడ్లతో రవాణా జరుగుతున్న కనీసం పట్టించుకునే అధికారులే లేరు. వాణిజ్య అవసరాల కోసం విజయవాడ, విజయనగరం నుండి అత్యధికంగా వస్తువులు శ్రీకాకుళం జిల్లాలోకి రవాణా అవుతున్నాయి. ఇవన్నీ కూడా జీఎస్టీ పన్ను ఎగవేసి అక్రమంగా రవాణా జరగడం వల్ల ప్రభుత్వానికి పెద్ద ఎత్తున గండి పడుతుంది. ఈ విషయం తెలిసినప్పటికీ కూడా జిఎస్టి అధికారులు కనీసం బస్సులను తనిఖీ చేయకపోవడం వల్ల ప్రైవేట్ ట్రావెలర్స్‌కు కాసులు కురిపిస్తోంది. ఇకనైనా సంబంధిత శాఖలు స్పందించాలని జిల్లావాసులు కోరుతున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం










* ఆక్రమణలో శ్రీముఖలింగం దేవస్థానం భూములు * రికార్డులు తారుమారు అవుతున్నాయని ఆరోపణ * తప్పుడు సర్వేనంబర్లతో రిజిస్ట్రేషన్లు * మీకోసంలో పలుమార్లు అర్జీదారుల ఫిర్యాదు * మౌనం దాలుస్తున్న దేవస్థానం అధికారులు

**శ్రీకాకుళం, సెప్టెంబరు 24 (వార్త):** దక్షిణ కాశీగా పేరొందిన శ్రీముఖలింగేశ్వర స్వామి దేవస్థానం భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. ఈ ఆలయానికి పర్లాకిమిడి రాజులు దీప దూప నైవేద్యాల కోసం 33 ఎకరాల 38 సెంట్లు, రాధా గోవింద స్వామి మఠానికి 58 ఎకరాల 80 సెంట్లు, నరసింహ స్వామి దేవాలయానికి 128 ఎకరాలు అందజేశారు. ఈ మూడు దేవాలయాలకు సంబంధించిన భూములు కౌలు చేస్తున్న రైతులు సక్రమంగా శిస్తులు కూడా కట్టడం లేదు. 133 ఎకరాల భూమిలో క్షేత్రస్థాయిలో దేవస్థానం పేరిట ఏ మేరకు భూములు ఉన్నాయో ఎవరికీ తెలియదు. కొందరు తప్పుడు సర్వే నంబర్లతో ఇతరులకు ఈ భూములలో కొంతమేర విక్రయించేశారు. కొందరు సిబ్బంది ఈ భూములకు సంబంధించి రికార్డులు కూడా తారుమారు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు ఈ భూముల విషయమై కోర్టుల చుట్టూ, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మరికొందరు జడ్పీలో నిర్వహిస్తున్న మీకోసంలో కూడా అర్జీలు ఇచ్చారు. ఈ మూడు దేవాలయాలకు సంబంధించి పూర్తిస్థాయిలో సర్వే చేస్తే నిజం నిగ్గుతేలే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.




# దేవుడి భూములు.. అన్యాక్రాంతం



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# గోవుల అక్రమ తరలింపు

జలుమూరు, సెప్టెంబరు 24 (వార్త): పాతపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ తన సిబ్బందితో కలిసి కమలము కొట్టు జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మాతల వైపు నుండి బొలెరో వాహనంపై జలుమూరు మండలం పెద్దదూగం గ్రామానికి చెందిన వ్యక్తి తన వాహనంలో ఏడు ఎద్దులను ఎటువంటి అనుమతులు లేకుండా బలద సంతలో కొని నారాయణ వలస సంత లో అమ్ముటకు అక్రమంగా రవాణా చేస్తుండగా అదుపులోనికి తీసుకున్నారు. అతని వాహనాన్ని సీజ్ చేసి సదరు 7 ఎద్దులను కొత్త వలసలో ఉన్న గోశాలకు పంపిస్తున్నట్లుగా తెలిపారు.



# సమన్వయంతో కొత్తమ్మ తల్లి ఉత్సవాలు



**లోపాలు ఉంటే క్షమించేది లేదు**
**సామాన్య భక్తులు సులభతరంగా అమ్మవారి దర్శనానికి పటిష్ట ఏర్పాట్లు**
**పారిశుధ్యం లోపిస్తే ఈవోపై చర్యలు**
**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



టెక్కలి / కోటబొమ్మాళి, సెప్టెంబరు 24 (వార్త): అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్న స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఉత్సవ జాతరలో ఎటువంటి లోపాలు కనిపించిన సంబందిత అధికారులుపై చర్యలు తీవ్రంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ లతో కలిసి కొత్తమ్మతల్లి ఆలయాన్ని సందర్శించారు. ముందుగా కొత్తమ్మతల్లిని దర్శించుకొని స్థానికులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. గాలిగోపురం మరమ్మత్తులు, ఆలయానికి రంగులు తొలితగతిన పూర్తిచేయాలని, వాహన పార్కింగ్‌లు, సాంస్కృతిక, సాంఘ్నిక కార్యాక్రమాలు నిర్వహించే స్థలాలను, పోలీస్, రెవెన్యూ సంయుక్తంగా పరిశీలించి ఎవ్వరికి ఇలాంటి ఇబ్బందులు లేకుండా చేడాలని, అన్ని చోట్ల బారీ కేట్లు ఏర్పాటు చేయాలని, అమ్మవారికి రెండుమీటర్లు పొడవునా రేకు షెడ్లు నిర్మాణం చేపట్టాలని సూచించారు. కొత్తపేట నుంచి కోటబొమ్మాళి చివరి వరకు విద్యుత్ అలంకరణ, అవసరం ఉన్న చోట సీసీ కెమెరాలు, బాయో టాయిల్కెట్స్ ఏర్పాటు చేయాలని అదికారులను సూచించారు. ఏఏ అవసరాలు ఉన్నాయో తమకు తెలియజేస్తే సమకూర్చుతానని, భోజనాలు, ఉచిత ప్రసాదాలు వచ్చిన భక్తులను బట్టి సరిపడా అందజేయాలని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి గడ్డెమ్మ, ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, తహసీల్దార్ అప్పలరాజు, ఆలయ ఈవో రాధాక్రిష్ణ, టీడీపీ మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్ తదితరులు ఉన్నారు.

# మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా ఆనెపు



బూర్జ, సెప్టెంబరు 24 (వార్త): ఆనెపు రామకృష్ణ నాయుడు.. ఈ పేరు ఓ బ్రాండ్. గొప్ప వ్యూహకర్త. రాజకీయ ఆరంగేట్రం నుంచి తనదైన మార్క్ చూపిన నాయకుడు. ఇంతింతై.. వటుడింతై అన్న చందాన ఎదిగిన ధీశాలి. పదవి తనకు అలంకారం కాదు. పదవులకే ఆయన అలంకారం. జెడ్పీటీసీ మాజీ సబ్యులుగా, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం వైస్ చైర్మన్ గా, ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర జడ్పీటీసీల సంఘం గౌరవ అధ్యక్షుడిగా, ఏపీ టీకేఎస్సెస్ రాష్ట్ర జేఏసీ సహాధ్యక్షులుగా,పంచాయతీ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా, పెద్దపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధిగా, ఈస్ట్ కోస్ట్ రైల్వే కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ గా, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎన్నో పదవులను అలంకరించిన ఆయనకు కూటమి ప్రభుత్వం మరో పదవిని అప్పగించింది. తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి కూటమి గెలుపునకు చేసిన కృషికిగాను చంద్రబాబు నాయుడు సముచిత స్థానాన్ని కట్టబెట్టి గౌరవించడం నియోజకవర్గ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. జగన్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రత్యర్థులను ముచ్చెమటలు పట్టించాడు. ఆయన ఎదుగుదలను తట్టుకోలేని ప్రత్యర్థులు తన వ్యక్తిత్వాన్ని దిగజార్చే ప్రయత్నం చేసినా, కదల్లేదు. మౌనపోరాటం చేశారు.మొక్కవోని దీక్షతో నిలబడ్డారు కాలం గిర్రున తిరిగింది. తాను కోరుకున్న కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. దశాబ్దపు కష్టాన్ని గుర్తించింది. మూడు నెలల తరువాత పదునైన కిరీటాన్ని కట్టబెట్టింది. మార్క్ ఫెడ్ డైరెక్టర్‌గా నియమించింది. ఆనెపు మాట్లాడుతూ శ్రమను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి,లోకేష్‌కు,ఎంపీ రామ్మోహన్ నాయుడుకు, నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఈ నియామకం పట్ల ఆమదాలవలస నియోజకవర్గంతో పాటు జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది





వంగర, సెప్టెంబరు 24 (వార్త): వరి సాగులో పంటల్లో తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించే లక్ష్యంగా ప్రభుత్వం "పొలం పిలుస్తోంది" కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు, ఇందులో భాగంగా మంగళ వారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయాధికారి తట్టి కోట కన్న బాబు తెలిపారు.ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రాజులు గుమ్మడ, వి వి ఆర్ పేట గ్రామాలలో కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా ముందుగా మండల వ్యవసాయ ధికారి టి.కన్నబాబు రైతులతో పంట పంటపొలాలను పరిశీలించారు. అనంతరం ఆ గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించి వరి సాగులో ఆధునిక పంటలపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టడంతో పాటుగా, తక్కువ పెట్టు బడితో అధిక దిగుబడులు తదితర వాటి గురుంచి వివరించారు. వ్యవసాయాధికారి అన్నదాతలను కలిసి సాగు కష్టాలు తెలుసుకుని నూతన దిగుబడులపై అవగాహన కల్పించారు. అధికా రులు రైతు వద్దకు వెళ్లి పంట పరిశీలనతో పాటు లోపాలు గుర్తించామన్నారు. పంట దిగుబడి తగ్గడానికి కారణాలు తెలుసు కోవడం, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి భూసారం పెంచేలా సూచనలు చేయడం, భూసార కార్డుల పంపిణీ, తుంపర, బిందు సేద్యం పథకం దిశగా ప్రోత్స హించడం చేశామని వివరించారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీ, రైతు మిత్ర సంఘాల ఏర్పాటు, వ్యవసాయ సంఘాల ద్వారా రుణాలు మంజూరు, ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం, రసాయన ఎరువుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పించారు. వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న 14 శాఖల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి పామ్ ఆయిల్ మొదలగు పంటల గురించి వివరాలు తెలియజేశారు. సిఎన్ఎఫ్ స్టాఫ్ సింహాద్రి నాయుడు పోలినాయుడు , గ్రామ వ్యవసాయ సహాయకులు అశ్విని, శ్రీకాంత్ రైతులు పాల్గొన్నారు.

# కిల్లమ్మతల్లిని దర్శించుకున్నన ఎంఎల్ఏ శిరీషా



మందస, సెప్టెంబరు 24 (వార్త): రాజుల కాలం నుంచి ఆనవాయితీ వస్తున్న కిల్లమ్మతల్లి ఉత్సవాల్లో పలాస ఎంఎల్ఏ గౌతు శిరీషా పాల్గొన్నారు. మందస మండలంలోని పిడిమందసలో గల కిల్లమ్మతల్లిని మంజూష సంస్థానాన్ని పరిపాలించే రాజుల కాలం నుంచి సంస్కృతి, సంప్రదాయాలతో పూజలు జరుగుతుంటాయి. పిడిమందస గ్రామాన్ని అత్తవారిల్లుగా.. మందస ను కన్నవారిల్లుగా చెబుతారు. దసరాకు 15 రోజులు ముందుగా శ్రీరాజావారికోటకు అమ్మవారిని తీసుకు వస్తారు. ఈ ఆనవాయితీలో భాగంగా పిడిమందసలో మంగళవారం దసరా ఉత్సవాలు జరిగాయి. కిల్లమ్మతల్లిని ఎంఎల్ఏ శిరీషా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. పొలాల మధ్యలో ఉన్న అమ్మవారిని గట్లపై ఎంఎల్ఏ శిరీషా నడుచుకుంటూ వెళ్లి మరీ పూజలు చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీతికట్ల విఠల్ రావు, మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, సర్పంచ్ శానాపతి ఉమామహేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకుడు అగ్గున్న జయరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, బమ్మిడి కర్రయ్య, దాసరి తాతారావు, లబ్బ రుద్రయ్య, ముడిముంచి నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపద్రలో పడగ విప్పిన నాగు



సోంపేట, సెప్టెంబరు 24 (వార్త): సోంపేట మండలం తాళ్లబద్ర గ్రామంలోని కర్నేని సాంబమూర్తి అనే రైతు పెరట్లో మంగళవారం రాత్రి సుమారు ఆరడుగులు పొడవున్న నాగుపాము పొదల్లో పడగ విప్పి కాసేపు చూపరులను ఆకట్టుకుంది. పొదల్లో పాము ఉన్న విషయాన్ని గమనించిన స్థానిక యువకులు సెల్ఫోన్లో సుమారు రెండు నిమిషాల పాటు దాన్ని బంధించారు . ఈ నాగుపాము పగడ విప్పి నాట్యం చేస్తూ కనిపించడంతో భయాన్ని వదిలి ఆసక్తిగా గ్రామస్తులు తిలకించారు.

## వరద బాధితులకు. ఉద్దానం సహాయం



పలాస, సెప్టెంబరు 24 (వార్త): విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఉద్దానం మాజీ సైనికులు వాళ్ల కృషితో సీఎం రిలీఫ్ ఫండ్ కి 21000 ఎమ్మెల్యే శిరీష మేడం ద్వారా సహాయం చేయడం జరిగింది.

## పొలం పిలుస్తుందిలో ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం, సెప్టెంబర్ 24 (వార్త): రైతు ప్రయోజనాల కోసమే కూటమి ప్రభుత్వం పొలం పిలుస్తుంది రా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. పాతపట్నం మండలం చంగుడి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది రా కార్యక్రమానికి హాజరైన ఆయన ఈ విధంగా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే లక్ష్యంతో అడుగులు వేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ రంగంలో ఆధునీకత, వ్యవసాయ పంటలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పొలం పిలుస్తుంది రా గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి
### శాసనమండలి సభ్యుడు నర్తు రామారావు




కంచిలి, సెప్టెంబర్ 24 (వార్త): ప్రజా సమస్యల పరిష్కారానికి అలసత్వం లేకుండా అధికారులు పనిచేయాలని స్థానిక మండలి శాసనసభ్యులు నర్తు రామారావు మంగళవారం అన్నారు. కంచిలి మండల ప్రజాపరిషత్ సర్వసాధారణ సమావేశం ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నీరజ అధ్యక్షతన జరిగింది. ఈ మేరకు పలు శాఖల పనితీరును సమీక్ష చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులను సూచించారు. రానున్న రోజుల్లో అయినా సూపర్ సిక్స్ అమలు చేసే దిశగా ప్రభుత్వం పనిచేయాలని పాలకులు కోరారు. ఈ సమావేశంలో తహసిల్దార్ జయలక్ష్మి తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు డీసీసీబీ ఉద్యోగులు రూ.5 లక్షలు సాయం

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 24 (వార్త) : తుఫాన్ బాధితులకు డిసిసిబి ఉద్యోగులు ఆర్థికసాయం చేశారు. తమ వంతు సహాయం అంటూ డీసీసీబీ బ్యాంకు ఉద్యోగులు విజయవాడ వరద బాధితులకు తమ ఒక్కరోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించారు. మంగళవారం మూలపేట గ్రామంలో నిర్వహించిన సమీక్ష సమావేశం లో ఉద్యోగులు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారికి డిసిసిబి బ్యాంకు ఉద్యోగుల సీఎం సహాయం నిధికి రూ. 5,02,846/- చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఇటువంటి సహాయం అందజేయడం చాలా అవసరమన్నారు. విరాళం అందజేసిన బ్యాంకు ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఈవో వరప్రసాద్, జిఎం జగదీష్, డీజీఎం రమేష్, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



శ్రీకాకుళం, సెప్టెంబర్ 24 (వార్త): శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ఆదేశాలతో జిల్లాలో ఎచ్చెర్ల, జి.సిగడాం,గార, ఆమదాలవలస, హిరమండలం,మెలియపుట్టి, టెక్కలి, మహిళ పోలీసు స్టేషన్లలో గల పోలీసు అధికారులు సిబ్బందితో వారి పరిధిలో ఉన్న కళాశాలలు, పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు డ్రగ్స్ వినియోగానికి చాల దూరంగా ఉండాలని సూచించారు. చెడు అలవాట్లకు, వ్యసనాలకు స్వస్తి చెప్పి చదువుపై శ్రద్ధ వహించి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. ర్యాగింగ్,మత్తు పదార్థాలు వినియోగం రవాణా యువతి యువకులు అనేకమందిని తీవ్రా ప్రబావితం చేస్తున్నాయని తెలిపారు.

## మూలపేట గ్రామస్తులకు న్యాయం చేస్తాం

### - రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు భరోసా



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 24 (వార్త): మూలపేట గ్రామంలో మూలపేట పోర్టు నిర్వాసితులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పోర్టులో జరిగిన అవకతవకలను సరిదిద్ది మూలపేట గ్రామస్తులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్, జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి తో పాటు మూలపేట నిర్వాసితులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్ర మంత్రి స్థాయిలో మూలపేట పోర్టు పనులను శరవేగంగా ముందు కొనసాగించడానికి ఆయన ముందడుగు వేశారు. గత వైసీపీ ప్రభుత్వం మూలపేట పోర్టు పేరుతో గ్రామస్థులని నెట్టింట ముంచేసిందని మంత్రి అచ్చెన్న మండిపడ్డారు. ఆనాడు టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యేగా తనకు, పార్లమెంట్ సభ్యులుగా రామ్మోహన్ నాయుడు కు ఏనాడు మూలపేట పోర్టు విషయం లో మమ్మల్ని సంప్రదించలేదన్నారు. శ్రీకాకుళం జిల్లాలో పోర్ట్ కి సంకేతం పలికిన కుటుంబం కింజరాపు కుటుంబమని ఆరోజు భావనపాడు పోర్టు పేరుతో పోర్టును జిల్లాకు తీసుకొచ్చిన తర్వాత దానిని సాంకేతిక సమస్యలతో మూలపేటకు చేర్చారని చేసిన అభివృద్ధిని నిలిపివేయడం టీడీపీ ప్రభుత్వం లక్ష్యం కాదని చేసిన తప్పులను సరిదిద్దుతే ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం న్యాయం చేస్తామని మూలపేట గ్రామస్తులకు మంత్రి హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం భూముల నష్టపరిహారం, పిడిఎఫ్ ల ఎంపిక, జీడి చెట్ల పరిహారం, ఆర్మీ ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన పరిహారం సక్రమంగా అందించక మూలపేట నిర్వాసితుల గొంతు కోసిందని సంతబొమ్మాళి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీరు భీమారావు మంత్రి సమక్షంలో గ్రామస్తులు ఆవేదన వినిపించారు. గ్రామస్థులు తెలియజేసిన అన్ని విషయాలని అర్థం చేసుకొని రెండు మూడు రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన సర్వే టీమ్ లను ఏర్పాటు చేసి జరిగిన అవకతవకలను నిర్ధారించి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మూలపేట నిర్వాసితుల కు కేటాయించిన ఆర్ అండ్ ఆర్ కాలనీ స్థలాన్ని మరికొద్ది రోజుల్లో పరిశీలించి నివాసయోగ్యం కాకపోతే దానిని కూడా మార్చి మీకు అండగా నిలబడతానని భరోసా కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరమయ్యేసరికి మూలపేట పోర్టులో మొదటి షిప్ నడపాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని దానికి అనుగుణంగా నేను మీ అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానని గ్రామస్తులకు మంత్రి అచ్చెన్న నాయుడు భరోసా ఇచ్చారు.



## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం, సెప్టెంబరు 24, (వార్త) : కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా పాతపట్నం మండలం చంగుడి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకువెళు న్నారన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి గడిచిన వంద రోజులలో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు ప్రజలకు తెలియజేసారు. అనంతరం గ్రామంలో గడపగడపకు వెళ్లి కరపత్రాల పంపిణీ, స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించారు. ఎన్డీఏ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీహామీ నెరవేర్చేదిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అందులో భాగంగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 100కు పైగా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలి

### వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల ప్రత్యేకాధికారి మధుబాబు



మెలియాపుట్టి, సెప్టెంబర్ 24 (వార్త): గ్రామాలలో రైతులు సాగుచేస్తున్న వ్యవసాయాన్ని ఎప్పటికప్పుడు సిబ్బంది సూచనలు, సలహాలు పాటించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకునేందుకు వీలు చేకూరుతుందని మండల ప్రత్యేకధికారి, పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు లింగాల వెంకట మధుబాబు అన్నారు. మండల వ్యవసాయధికారి దానకర్ణుడు నేతృత్వంలో మెలియాపుట్టి మండలంలో గల పరశురాంపురం గ్రామంలో మంగళవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవగాహన మరియు వ్యవసాయాన్ని లాభసాటుగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమాన్ని ప్రతి మంగళ, బుదవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమంగా నిర్వహించడం జరుగు తుందన్నారు. వరి పంట పొలాలకు పొటాష్ లోపం ఉన్నట్లు గుర్తించడం జరిగిందని ప్రతి రైతు ఎకరానికి 25 కేజీల పొటాష్ విధిగా వాడాలని, అనేక అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తూనే డ్రోన్ టెక్నాలజీ గురించి రైతులకు వివరించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యము వ్యవసాయ, అనుబంధ శాఖల సమన్వయంతో విస్తరణ కార్యక్రమం ద్వారా రైతులకు మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని, మేలైన సాగు పద్దతులు పాటించే విదంగా అవగాహన కల్పించడం, సాగు ఖర్చును తగ్గించి ఉత్పాదకతను పెంచడం, విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడం, వ్యవసాయ అనుబంధ రంగాలను అధికంగా బలోపేతం చేయడం తదితరు వాటి గురించి వ్యవసాయధికారి దానకర్ణుడు తెలియజేశారు. అంతకుముందు రైతులు, ప్రజాప్రతినిధులతో కలిసి క్షేత్ర సందర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వ్యవసాయధికారి దానకర్ణుడు, మాజీ మండలధ్యక్షులు సలాన మోహనరావు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ సలాన శరత్ కుమార్, మండల జనసేన నాయకులు దుక్క బాలరాజు, మండల ఉపాధ్యక్షులు సవర ఆదినాయుడు, మండల టిడిపి అధ్యక్షులు భాస్కరగౌడ్ ఎంపీటీసీ ప్రతినిధులు నంబాల వెంకట్రావు, డాక్టర్ కదంబాల పైడిరాజు, సర్పంచ్లు తెంబూరు ప్రసాదు, ఈశ్వరరావు, జనసేన, టీడీపీ నాయకులు సవర రామ్మూర్తి, తిరునగరి ప్రసాదు లక్ష్మీపురం కిరణ్, గుమ్మడి బుజ్జి, బద్రి వినోద్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు శరత్ కుమార్ రెడ్డి, నవీన్ కుమార్, ధరన్ కుమార్, నరేంద్ర కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# బారువ రైల్వే యూజర్స్ కమిటీ అధ్యక్షునిగా గణపతి



సోంపేట, సెప్టెంబర్ 24 (వార్త): బారువ రైల్వే యూజర్స్ కమిటీ అధ్యక్షుడిగా కొర్లాం జాగృతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రాంబుడ్డి గణపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దశాబ్దాలుగా రైల్వే శాఖ నిర్లక్ష్యానికి గురైన బారువ రైల్వే స్టేషన్ లో పాసింజర్ ట్రైన్ లకు స్టాపేజీలు ఇవ్వాలన్న ఏకైక లక్ష్యంతో రెండు రోజుల క్రితం స్టేషన్ సమీపంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులుతో సమావేశం నిర్వహించిన నేపథ్యంలో ఆ సమావేశంలో తీసుకున్న తీర్మానం మేరకు మంగళవారం కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షులుగా స్థానిక సర్పంచ్ ప్రతినిధి, జాగృతి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాంబుడ్డి గణపతి, ఉపాధ్యక్షులుగా బారువ మేజర్ పంచాయతీ సర్పంచ్ ఏర్ర రజినీతోపాటు బతకల మోహనరావు, ఉత్తరాల బ్రహ్మానందం సిలగాన భాస్కరరావు ,దున్న సత్యం లను ఎంపిక చేశారు. కొర్లాం కు చెందిన సామాజిక కార్యకర్త రత్నాల శ్రీనివాసరావు ను ప్రధాన కార్యదర్శిగా, బారువాకు చెందిన మడ్డు కుమార్ ను కన్వీనర్ గా ఎన్నుకున్నారు. దున్న సోమేశేఖర్ , పాతిని శేషగిరి ,పొందూరు గున్నయ్య లు సహాయ కార్యదర్శులుగా ఎంపికయ్యారు .బుద్దాన శ్రీకృష్ణ , తామాడ పాపారావు , బోర్ల లింగరాజులను సహాయ కార్యదర్శిగా ,పాలవలసకు చెందిన సంగారు లక్ష్మీనారాయణ,ను కోశాధికారిగా , ఇదే గ్రామానికి చెందిన మర్ల శంకరరావును సహాయ కోశాధికారిగా నియమించారు. వీరుతోపాటు మరో నలభై మందిని ఎగ్జిక్యూటివ్ మెంబర్లగా ఎంపిక చేశారు

### అడ్వైజర్ కమిటీలో ఎమ్మెల్యే అశోక్

ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ బాబును అడ్వైజర్ కమిటీ ప్రతినిధిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు, జోనల్ రైల్వే యూజర్స్ కమిటీ ప్రతినిధి కట్టా సూర్య ప్రకాష్ రావు న పి వి ప్రసాద్ రావు ,జీకే నాయుడు, సూరాడ చంద్రమోహన్, మద్దిల నాగేశ్వరరావు, వెదుల్ల హరికృష్ణ ,దుంపల కృష్ణారావు ,కాల్ల రాజేశ్వరరావు, జోగారావు జిత్తు సింహాచలం, పొందూరు బాబురావు, చెరుకూరి కృష్ణారావు, పైడి పట్టాభి, తదితరులను అడ్వైజర్ కమిటీ సభ్యులుగా నియమించారు. బారువ రైల్వే స్టేషన్ లో వివిధ ప్రాంతాలకు ఈ మార్గం గుండా వెళ్లే రైళ్లకు స్టాపేజీలు ఇచ్చేంత వరకు కమిటీ ప్రయత్నం చేస్తుందని అన్నారు.

# సాంకేతికతతోనే అధిక దిగుబడులు

## - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



గార, సెప్టెంబర్ 24 (వార్త): వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులు అందిపుచ్చుకొని అవగాహన పెంచుకోవడం ద్వారా పంటలను సాగు చేసే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చునని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమం మండలంలోని శాలిహుండంలో సర్పంచ్ కొంక్యాన ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు, సమగ్ర ఎరువుల యజమాన్యం, సమగ్ర పురుగుల యాజమాన్యం పద్ధతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయం అందించేలా 'పొలం పిలుస్తోంది రా' కార్యక్రమాలలో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు.
వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వస్తున్న సాంకేతిక పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, ఉత్పత్తితో పాటు రైతులకు ఆదాయం పెరుగుదలకు వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది, శాస్త్రవేత్తలు పొలం బాట పట్టి రైతులతో మమేకమై సాంకేతిక సేవలందించాలని సూచించారు. సాగు ఖర్చులు తగ్గించి నాణ్యమైన దిగుబడి పెంపే లక్ష్యంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. నూతన విధానాలను రైతులందరికి వ్యవసాయ అధికారులు తీసుకువెళ్లాలని, రైతుల ఆదాయం గణనీయంగా పెంచాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని అమలు చేయనున్నామని, ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఖరీఫ్, రబీ సీజన్‌లలో నాలుగు నెలలపాటు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రతిపాదించారు. సాగు రైతులకు వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు ఉన్న సందేహాలు నివృత్తి చేయాలని, సలహాలు, సూచనలు అందించాలన్నారు. ప్రతి మంగళ, బుధవారం ఉదయం, సాయంత్రం వారానికి 4 గ్రామాలు, మొత్తం మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు రాబట్టాలని, తూతూమంత్రంగా జరిపితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పొలం పొలుస్తోంది కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జెడి శ్రీధర్, మండల కూటమి నాయకులు, స్థానిక ప్రజపాప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రఘురామ కృష్ణంరాజును తక్షణమే అరెస్ట్ చేయాలి



కొత్తూరు, సెప్టెంబరు 24, (వార్త) : ఉండి నియోజకవర్గం ఎం. ఎల్. ఏ రఘురామ కృష్ణం రాజు అంబేద్కర్ ప్లెక్సీని చించివేసినందుకు నిరసనగా కొత్తూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో యస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు రఘురామకృష్ణంరాజు చిత్ర పటాన్ని చెప్పులతో కొట్టి కాల్చివేశారు. రఘు రామ కృష్ణం రాజుని తక్షణమే యస్. సి, యస్. టి యాక్ట్ కింద అరెస్ట్ చేసి తెలుగుదేశం పార్టీ నుండి తక్షణమే భాహిస్కరించాలని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో యస్. సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు టొంపల తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి పడాల నాగభూషణం, కోశాధికారి బొడ్డేపల్లి రామకృష్ణ, సర్పంచులు గుడివాడ రామారావు, మురపాక శంకర్ రావు, నాశం బాలకృష్ణ, టొ%శీ%పల రామకృష్ణ, కొర్ర రవి మరియు కొత్తూరు మండల యస్ సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు పాల్గొన్నారు.

# లడ్డూ అంశాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

## ఏపీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం డిమాండ్



ఆముదాలవలస, సెప్టెంబర్ 24 (వార్త): 85 శాతానికి పైగా హిందువులు ఉన్న ఆంధ్రప్రదేశ్లో, హిందువుల యొక్క మనోభావాలను దెబ్బతీసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బాధ్యతారహితంగా మాట్లాడటం తగదని ఏపీ మాజీ స్పీకర్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు తమ్మినేని సీతారాం అన్నారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు వివాదం వెనుక దాగివున్న కుట్రను సిబిఐతో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం ఆముదాలవలసలో తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి మరియు వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి హయంలో తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క ప్రతిష్టను ఉన్నత స్థితికి చేర్చారన్నారు. ప్రసాదం కోసం వాడే పదార్థాల్లో నాణ్యత విషయంలో లోప భూయిష్టంగా ఉన్నట్లు అధికారులు గుర్తిస్తే, సరఫరా చేసే అటువంటి గుత్తేదారు సంస్థలను బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగిందన్నారు. నెయ్యి క్వాలిటీ విషయంలో టిటిడి ప్రయోగశాలలో నిర్వహించిన పరీక్షల్లో నాణ్యత సరిగ్గా లేని నెయ్యి ట్యాంకర్లను 14 సార్లు చంద్రబాబు హయాంలో వెనక్కి పంపిస్తే, 18సార్లు జగన్మోహన్ రెడ్డి పాలనలో వెనక్కి పంపించడం జరిగిందన్నారు. ఈ రెండింటినీ బ్యారేజీ వేస్తే ఎవరి పాలనలో నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా ఉన్నారో ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. జంతువుల కొవ్వు కలిపిన నెయ్యితో తయారు చేసే లడ్డూలు గాని ఇతర ఆహార పదార్థాల నుంచి గాని విపరీతమైన దుర్వాసన వస్తుందనే విషయాన్ని ఆహార పరిశోధకులు స్పష్టం చేశారన్నారు. సాధారణంగా కల్తీ చేయాలనుకునే వ్యాపార సంస్థలు పామాయిల్ మరియు హైడ్రోజనేటెడ్ కూరగాయల కొవ్వు కలుపుతారని దీనివలన తక్కువ వ్యయంతో ఎక్కువ లాభార్జన చేసేందుకు కొంతమంది కల్తీదారులు చేసే కుట్రలో భాగం అన్నారు. కోట్ల మంది స్వామి వారి భక్తులను తీవ్ర ఆందోళనలోకి నెట్టే పని చేయాల్సిన అవసరం కూటమి ప్రభుత్వానికి ఎందుకు వచ్చిందో ప్రజలు గమనించాలన్నారు. దీని వెనుక దాగివున్న కుట్ర, నిజ నిజాలు ఏమిటో వాస్తవాలు ఏమిటో తేలాల్సి ఉందన్నారు. లడ్డు తయారీకి మెటీరియల్ ఎవరు సరఫరా చేసినా, నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఆఫ్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లేబరేటరీస్ సర్టిఫై చేయాల్సి ఉందన్నారు. గడిచిన ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో లడ్డు కోసం వాడిన ప్రతి పదార్థాన్ని ఈ లేబరేటరీ నిర్ధారణ చేసిందన్నారు. తిరుమల విశిష్టతను,మన వెంకటేశ్వర స్వామిని ప్రపంచం నలుదిక్కుల చాటాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ అధినేతకు ఉంటుందన్నారు. వీటన్నింటినీ పక్కనపెట్టి రాజకీయాలు చేయాలని చూడటం నిస్సిగ్గుగా బాధాకరమన్నారు. కలియుగ దైవాన్ని పూజించే కోట్లాదిమంది భక్తులు చంద్రబాబు తీరు పట్ల ఆక్షేపణ వ్యక్తం చేస్తున్న విషయాన్ని కూటమినేతలు గుర్తు ఎరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కళింగ కార్పొరేషన్ చైర్మన్ ప్రస్తుత కళింగ కుల అధ్యక్షులు దుంపల రామారావుఎ బూర్జ ఎంపీపీ కర్ణన దీప బూర్జ జడ్పిటిసి బెజ్జి పురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మడి రాంబాబు, బుర్జ మాజీ పిఎస్ఈఎస్ అధ్యక్షులు బగది నారాయణమూర్తి, తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## వైద్య సేవలపై టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ



గార, సెప్టెంబరు 24 (వార్త): గార మండలం కళింగపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలపై శ్రీకాకుళం జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం మంగళవారం ఆకస్మికంగా సమీక్ష నిర్వహించారు. భాగంగా ఎఏనమ్మల ఫీల్డ్ సర్వీస్ రికార్డులన్నీ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యాంట్రినెటివ్ రిజిస్ట్రేషన్ వ్యాక్సినేషన్ వరకు పిఎంబి ఓ లో ఎంతమంది లబ్ది దారులకు అందుతుందని, జననీ సురక్ష ఎంతమంది లబ్ధిదారులకు అందుతుందని, శిశువులకు ఎంతమందికి వ్యాక్సినేషన్ వేశారని, ఏఏ నమ్మల డేటా అంతా కచ్చితంగా ఉందా లేదా అని, ప్రభుత్వ పథకాలు అన్నీ కూడా సరిగా అందుతున్నాయా లేదా అని జిల్లా టాస్క్ ఫోర్స్ పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జి.వి. లక్ష్మ(డిపిఎమ్ఓ) మాట్లాడుతూ మాతా శిశు మరణాల నివారణే లక్ష్యంగా వైద్య సిబ్బందిని సూచించారు. భాగంగా చిన్న పిల్లలు, బాలింతలు గర్భిణీలు రక్తహీనత లేకుండా చూడాలని, గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో అందించే బలవర్ధకమైన ఆహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మురళి, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సైనికులకు కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

పలాస, సెప్టెంబరు 24 (వార్త): మాజీ సైనికుల అభ్యున్నతికి తోడ్పాటునందించేందుకు కూటమి ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఆనందదాయకమని మాజీ సైనికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను ఆమె కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. కట్టుకున్న వారిని.. కన్నవారిని... పిల్లలను విడిచి ప్రాణాలకు తెగించి ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చలికి వణుకుతూ దేశ భద్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్నామని చెప్పారు. అయితే తమ కష్టాన్ని గుర్తించి... తమ అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశభద్రతకు ప్రాణాలర్పించేందుకు కూడా వెనుకాడని వీరులు ఉద్యోగ విరమణ పొందాక మిగిలిన జీవితాన్ని చక్కదిద్దుకునేందుకు ఓ చక్కని వేదికగా ఈ కార్పొరేషన్ ఉపయోగపడుతుందన్నారు. దేశసేవలో పునీతమైన మాజీ సైనికుల కోసం ఎంత చేసినా తక్కువేనని, వారి అభ్యున్నతి కోసం ప్రణాళికలు చేసిన సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలను అక్కున చేర్చుకుంటుందన్నారు. ఎమ్మెల్యేను కలసినవారిలో ఐ.ఎం.రావు, బి.బారికి, యు.వెంకటరావు, బి.బాబూరావు, కె.దుర్యోధన, ఐ.తాతారావు, విజయకుమార్, భావన ఢల్లేశ్వరరావు, భావన పద్మనాభం తదితరులున్నారు.




# ఏజి రహదారిలో కూలిన వంతెన

**నిలిచిపోయిన రాకపోకలు**

**నారాయణబట్టి వద్ద ఘటన**

**ప్రయాణికులకు అవస్థలు**

**కేసరిపడ మీదగా రాకపోకలు**





కంచిలి సెప్టెంబర్ 24 (వార్త) : అంపురం నుంచి ఘాటి ముకిందపురం రహదారికి రాకపోకలు నిలిచిపోయాయి. నారాయణపురం బట్టి దగ్గర వంతెన కుంగిపోవడంతో కేసర పడ మీదగా రాకపోకలు జరుగుతున్నాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన వంతెనలకు కొన్నేళ్లుగా మరమ్మతులు లేకపోవడం, ఈ మధ్య కురుస్తున్న వర్షాలు కారణంగా మంగళవారం ఉదయం వంతెన కూలిపోయింది. ఒరిస్సా, ఆంధ్ర సరిహద్దు ప్రధాన రహదారి కావడం నిరంతరం ఈ రహదారి రద్దీగా ఉంటుంది. గత ప్రభుత్వం ఈ రహదారి మరమ్మతుకు నిర్లక్ష్యం వహించడం ఈ సంఘటనకు ప్రధాన తార్కాణం. అంతకుముందు తెలుగుదేశం ప్రభుత్వం ఏ జి రహదారి పునర్నిర్మాణం కోసం అనుమతులు నిధులను తీసుకువచ్చింది. అయితే పనులు ప్రారంభం అవ్వకముందే, ప్రభుత్వం మారిపోవడంతో రివర్స్ టెండింగ్ విధానం ద్వారా ఆ నిధులు వెనక్కి మల్లాయి. ఫలితంగా ఆ రహదారి ననిర్మాణంలో జాప్యం కలిగింది. ఈ రహదారిలో మరో రెండు బ్రిడ్జిలు కూడా కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. గతంలో అనేకమార్లు పత్రికలు ఘోషించిన నాయకులు స్పందించలేదు. అధికారులు అసలు పట్టించుకోలేదు. పర్యవసానంగా ప్రమాదం తప్పినప్పటికీ, బ్రిడ్జి మాత్రం కూలిపోయింది. కూలిపోయిన బ్రిడ్జిని పరిశీలించేందుకు స్థానిక శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు హుటహుటినా చేరుకున్నారు. జిల్లా ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. జిల్లా మంత్రి దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. త్వరలోనే నిధులను మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన గ్రహదారి నిర్మాణానికి పూనుకుంటామని ప్రభుత్వ అధికార పెద్దలు తెలిపారు. అయితే, ఈ దరిద్రపు రహదారిలో ప్రయాణాలు చేసి చేసి విసిగి చెందిన ప్రయాణికులు మాత్రం నారాయణబట్టి వద్ద వంతెన కూలిపోయింది అన్న సమాచారం తెలుసుకుని ఒక పని అయిపోయిందంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఇకనైనా మంచి రహదారి నిర్మాణం జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## పలువురు వైసీపీ నాయకులను పరామర్శించిన మామిడి శ్రీకాంత్

కొత్తూరు, సెప్టెంబర్ 24 (వార్త) : మండల కేంద్రంలోని పలు గ్రామాలలోని వైస్సార్సీపీ కి చెందిన పలువురు నాయకులు అనారోగ్యంతో ఉండటంతో వారి యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న వైస్సార్సీపీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ మంగళవారం నాడు వారి యొక్క నివాసలకు వెళ్లి పరామర్శించటం జరిగింది. కొత్తూరు పంచాయతీకి చెందిన %వఇ% ఎంపీపీ స్వర్గీయ గోగుల చల్లం నాయుడు సోదరి బోగాపురపు ఆరుద్రమ్మ ఆరోగ్యం క్షీణించటంతో వారిని పరామర్శించారు. ఇదే పంచాయతికి చెందిన సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. అలాగే యన్ యన్ కాలనీకి చెందిన వ్యవసాయ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ టొ%శీ%పల గోపాల్ బైపాస్ సర్జరీ చేసుకోవటంతో వారి నివాసానికి వెళ్లి వారి యొక్క ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అలాగే పడాల వీధికి చెందిన బుద్ధలా శ్రీనివాస్ కుమార్తె చిన్నారి నిత్యశ్రీ అకాల మరణం చెందిన సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించటం జరిగింది. అలాగే కుంటిభద్ర గ్రామానికి చెందిన చోడవరపు జోగినాయుడు ఇటీవల మరణించి నందున వారి కుటుంబాన్ని పరామర్శించటం జరిగింది. వీరితో పాటు మాజీ ఏ యమ్ సి చైర్మెన్ ప్రతినిధి గోగుల వరప్రసాద్ నాయుడు, కుంచాల నూకరాజు, యడ్ల గోవింద్, రామరావు నాయుడు, జడ్డు నాయుడు పాల్గొన్నారు.



# రైతుల ఆర్థిక స్థితిని మెరుగు పరిచేందుకే పొలం పిలుస్తోంది

## -వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు




బూర్జ, సెప్టెంబరు 24 (వార్త): రైతుల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరిచేందుకే పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపడుతున్నామని వ్యవసాయ అధికారి యన్ శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం మామిడివలస గ్రామంలో తొలిరోజు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. తొలుత రైతులతో సమావేశం ఏర్పాటు చేసి, పంటలలో ఉన్న స్థితిగతులు చర్చించిన అనంతరం క్షేత్రాలను సందర్శించారు. మామిడివలసతో పాటు బూర్జ గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద రైతులతో సమావేశం నిర్వహించి, వరి పంటలో ఎరువుల యాజమాన్యం, పురుగుమందుల యాజమాన్యం తదితర అంశాలు చర్చించారు.వరి పొలాల్లో పసుపురంగు జిగురు అట్టలను ఏర్పాటు చేశారు. వీటివలన రెక్కల పురుగులు వాటికి అతుక్కొని నివారణ జరుగుతుందని అన్నారు. ఇది పురుగుమందుల వాడకాన్ని తగ్గించే ప్రభావ వంతమైన యాజమాన్య పద్ధతి అన్నారు. ఈ పొలం పిలుస్తోంది అనే కార్యక్రమం వారంలో రెండు రోజులు మంగళ, బుధ వారాల్లో రోజుకి రెండు గ్రామాల్లో డిసెంబర్ నెల ఆఖరు వరకూ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనురాధ, ఏమ్ పీ టి సి పొలినాయుడు, విఘ్నరాజా చౌదరి, వాసు, ప్రతాప్ చౌదరి,అలాగే మామిడివలస లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి రామకృష్ణ, అభ్యుదయ రైతులు వెంకటప్పల నాయుడు, సూర్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు, వసంత, సాయి తేజ, శ్రీను, కృష్ణ, గౌతమి పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## రఘురామకృష్ణంరాజుని

# వెంటనే అరెస్ట్ చేయాలి

***అంబేద్కర్ ఫ్లెక్సీని చించివేసిన ఉండి ఎమ్మెల్యేపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

***దళిత సంఘాల జెఏసి ఆద్వర్యంలో శ్రీకాకుళంలో నిరసనకి దిగిన దళితులు**

***రఘురామకృష్ణం రాజు దిష్టిబొమ్మ దహనం అంబేద్కర్ జంక్షన్ లో నిరసన తెలిపిన దళిత నాయకులు, ప్రజలు**

***ఎమ్మెల్యే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్**

***జిల్లా ఎస్పీ మహేశ్వరరెడ్డికి వినతిపత్రం అందజేసిన దళిత సంఘాల జెఏసి నేతలు**






శ్రీకాకుళం, సెప్టెంబర్ 24 (వార్త): పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గ పరిధిలోని కాళ్ళ మండలం ఏలూరుపాడులో ఓ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు రఘురామకృష్ణం రాజు అక్కడ ఉండే బాబా సాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీని చించివేసి తొలగించడంపై దళిత సంఘాలు మండిపడుతున్నాయి. ప్రపంచ మేధావి,రాజ్యాంగ నిర్మాతను అవమానించిన రఘురామకృష్ణం రాజుపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. అందులో భాగంగా శ్రీకాకుళంలో మంగళవారం దళిత సంఘాల జెఏసి ఆద్వర్యంలో దళితులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. జిల్లా కేంద్రమైన శ్రీకాకుళం నగరంలోని డే అండ్ నైట్ జంక్షన్ నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణం రాజు దిష్టిబొమ్మను ఊరేగించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల జెఏసి నాయకులు నివాళ్ళులర్పించి నిరసనలను తెలియజేసారు. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఆయనకి వ్యతిరేకంగా నినాదాలను చేసారు. ఈ




సందర్భంగా దళిత జెఏసి నేతలు కళ్లేపల్లి రామ్ గోపాల్ ,తైక్వాండో శ్రీను ,డా.కంఠ వేణులు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన ఎమ్మెల్యే పదవిలో ఉంటూ రఘురామకృష్ణంరాజు అందరూ చూస్తుండగానే బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సిని హేళన చేస్తూ దానిని తొలగించి అవమానించిన తీరు దారుణమని ఆగ్రహం వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణం కల్పించుకుని ఉండి ఎమ్మెల్యేగా ఉన్న రఘురామకృష్ణం రాజును ఆ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసారు. ఆయనపై ఎస్.సి,ఎస్.టి అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని వారు చంద్రబాబు నాయుడును కోరారు. రఘురామకృష్ణం రాజు ఫ్లెక్సీని చింపి తొలగించడమే కాకుండా దళిత కులాలను రెచ్చగొట్టేలాగను,కులాల మద్య చిచ్చుపెట్టేలా వ్యాఖ్యలు చేయడం అంతా మీడియా సాక్షిగా చూస్తున్నారన్నారు. తక్షణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న రఘురామకృష్ణం రాజుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ,ఎస్.సి,ఎస్.టి అట్రాసిటీ కేసును నమోదు చేయాలని వారంతా డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జెఏసి నేతలు గుజ్జల గురుమూర్తి,సింకు రమణ,ఆరిబారిక రాజు,నేతల అప్పారావు,రామారావు,మహేష్ , అబ్బాస్ ,పెయ్యల చంటి,భూషణ్ ,శంకర్ , పంకు మహేష్ ,మణి, శీర రాజేశ్వరి ,నీలాపు హారతి తదితరులు పాల్గొన్నారు.అనంతరం దళిత సంఘాల జెఏసి నేతలు జిల్లా పోలీసు కార్యాలయానికి వెళ్ళి ఎస్పీ మహేశ్వరరెడ్డిని కలుసుకుని ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజుపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందజేసారు. జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో దళిత సంఘాల జెఏసి నేతలు కళ్లేపల్లి రామ్ గోపాల్ ,తైక్వాండో శ్రీను,డా.కంఠ వేణు,గుజ్జల గురుమూర్తి,నేతల అప్పారావు,పెయ్యిల చంటి,శీర రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

# ఏపి ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా వజ్జ బాబురావు

**తొలిసారి కాలింగులకు దక్కిన అవకాశం**

**అభినందించిన ఎమ్మెల్యే గౌతు**





పలాస, సెప్టెంబర్ 24, (వార్త): ఆయన రాజకీయం అంతా కాంగ్రెస్ పార్టీతో ప్రారంభమైంది. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీకి తొలి చైర్మన్‌గా వజ్జ ఎన్నికయ్యారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో. ఆనాటి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు టెక్కలి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో నందమూరి తారకరామారావు కు ప్రత్యర్థిగా టెక్కలి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున వజ్జ బాబురావు పోటీ చేశారు. అనంతరం జరిగిన సోంపేట నియోజవర్గంలో అప్పుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోటీల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గౌతు శివాజీపై కాంగ్రెస్ పార్టీ నుంచి వజ్జ బాబురావు పోటీచేశారు. నిజానికి వజ్జ రాజకీయమంతా కాంగ్రెస్‌తో ముడిపడివుంది. అటు ఎన్టీఆర్ మీద పోటీ చేసిన.. ఇటు సీనియర్ నాయకులు గౌతు శివాజీ పోటీ చేసిన ఓటమి పాలయ్యారు వజ్జ బాబురావు. ఆ తర్వాత 2018లో అప్పటి రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో వజ్జ బాబురావు చేరారు. సుదీర్ఘ రాజకీయ కాలంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్‌గానే మంచి గుర్తింపు వచ్చింది. తర్వాత ఎన్నికల్లో అటు ఎన్టీఆర్ పైన గౌతు శివాజీ పైన ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన చరిత్ర వజ్జ దక్కించుకున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరి రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా గత ఆరేళ్లుగా తెలుగుదేశం పార్టీ తరఫున సేవలందించారు. ఈ సేవకు గుర్తింపుగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం వజ్జ బాబురావుకు సమూచిత స్థానం ఇచ్చారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న వజ్జ బాబూరావు ఎంపికయ్యారు. నామినేటెడ్ పోస్టులకు సంబంధించి ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన తొలి జాబితాలోనే శ్రీకాకుళం జిల్లా, పలాసకు చెందిన వజ్జ బాబూరావుకు చోటు దక్కింది. శ్రీకాకుళం జిల్లా నుంచి ఈ జాబితాలో చోటు దక్కించుకున్న వ్యక్తి కావడం గమనార్హం. ఈ మేరకు పలాసలోని టీడీపీ నాయకులు ఆయన్ని అభినందనల్లో ముంచెత్తుతున్నారు. అయితే రాష్ట్రంలోని పరిశ్రమలను అభివృద్ధి చేసి ఎగుమతులను ప్రోత్సహించేందుకు కృషిచేస్తానని వజ్జ బాబూరావు స్పష్టం చేశారు. వజ్జ బాబురావుని ఎమ్మెల్యే గౌతు శిరీషతో పాటు మరికొందరు నేతలు దుశ్శాలువ కప్పి సన్మానించారు.

శ్రీకాకుళం






# నిస్వార్ధ సేవే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

## * విద్యార్థుల భాగస్వామ్యంతోనే ఉత్తమ ఫలితాలు * సమగ్ర మూర్తిమత్వాన్ని, మంచిక్రమశిక్షణను మారుపేరు ఎన్ఎస్ స్ * శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, సెప్టెంబర్ 24 (వార్త): నిస్వార్ధ సేవే లక్ష్యంగా (జాతీయ సేవా పథకం ఎన్ ఎస్ ఎస్ ) ముందుకు సాగుతోందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో మంగళవారం ఎన్ ఎస్ ఎస్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్యుకేషన్ ద్వారా సర్వీస్ అంటూ విద్యార్థుల్లో చదువు, విజ్ఞానంతో పాటు సమాజం పట్ల బాధ్యతను, సమస్యల పట్ల అవగాహనను పెంపొందిస్తూ విద్యార్థుల సమగ్ర మూర్తిమత్వానికి, మంచి క్రమశిక్షణకి దారి చూపిస్తూ ప్రజా హృదయపథంలో పయనించే ఆ రథమే జాతీయ సేవా పథకం అని అన్నారు. నేడు సెప్టెంబర్ 24 ఎన్ఎస్ఎస్ డే జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం యువజన, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ స్థాయి నుంచి యూనివర్సిటీ





స్థాయి వరకు గల విద్యార్థులను వివిధ సామాజిక కార్యక్రమాలలో పాలుపంచుకునే విధంగా ఏర్పాటు చేసిన విభాగమే ఎన్ ఎస్ ఎస్ అని వివరించారు. 1969 మహాత్మా గాంధీ జన్మ శతాబ్ది సందర్భంగా సెప్టెంబర్ 24న ఈ కార్య క్రమాన్ని ప్రారంభించారని తెలిపారు.

55 ఏండ్లుగా ఎన్ఎస్ఎస్ తన సేవల్ని సమాజానికి అందిస్తూ వస్తుందని చెప్పారు. విద్యార్థులను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగం చేస్తూ వారిలో సమగ్ర మూర్తిమత్వాన్ని, మంచిక్రమశిక్షణను పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఇది పని చేస్తున్నదని, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల్లోనూ ఎన్ఎస్ఎస్ విభాగం ఎంతోమంది విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నదని వివరించారు. సమాజ అవసరాలు, సమస్యలను గుర్తించడం విద్యార్థులను సమస్యల పరిష్కారంలో పాల్గొనేటట్టు చేయడం, క్యాంపులలో సమూహ జీవనం, పనులు పూర్తి చేయడంలో ఒకరికొకరు సాయం చేయడం కోసం అవసరమైన సామర్థ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.



అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే సామర్థ్యాలను పెంపొందించడం ఎన్ ఎస్ ఎస్ ద్వారా సాధ్యమవుతుందన్నారు. జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యతను పాటించడం. మొక్కలు, జంతువులు వంటి ఇతర జీవుల పట్ల శ్రద్ధ, దయగా ఉండేటట్లు విద్యార్థులకు నేర్పించడం వంటి అనేక మంచి లక్షణాలని సాధించడానికి ఎన్ఎస్ఎస్ ఏర్పాటు చేయబడిందన్నారు.

ముందుగా కళాశాలలో ఆర్ ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం




## బోధనా సామర్థ్యాల పరిశీలన

నరసన్నపేట, సెప్టెంబర్ 24(వార్త): నరసన్నపేట మండలం కోమర్తి ప్రాథమిక పాంశాలలో మంగళవారం బోధనా సామర్థ్యాలను సీఆర్ఎంటీ పెద్దవాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో తొమ్మిది మూలకాలు, 28 నైపుణ్యాలకు సంబంధించిన అంశాలను పరిగణనలోకి తీసుకొని టీచ్ టూల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రేవతి భూముల అమ్మకాల్లో అవినీతి

- అమ్మిన రైతుల వద్దకమీషనా?
- వైసీపీ నేతలపై మండిపడ్డ కూటమి నేతలు




పలాస, సెప్టెంబర్ 24(వార్త): బొడ్డపాడు రేవతి భూములు అమ్మకాల్లో అవినీతి చోటు చేసుకుందని తెలుగు దేశం నేతలు ఆరోపించారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడారు. 150ఎకరాల రేవతి భూములకు సంబంధించి ఎకరా 25లక్షలు ఉండగా 12 లక్షలకే అమ్మేలా చేశారని విమర్శించారు. ధర తగ్గించి అమ్మించిన వైసీపీ పెద్దల తీరుపై మండిపడ్డారు. కొనుగోలు చేసిన భూములు అమ్మిన రైతుల వద్ద నుంచి 20శాతం కమీషన్ తిరిగి అదే రైతుల వద్ద నుంచి వసూలు చేయడం దుర్మార్గమని వాపోయారు. ఈ సమస్యపై ఓ రైతు ప్రశ్నిస్తే తప్పుడు కేసులో పెట్టేందుకు అప్పటి వైసీపీ నేతలు ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. రైతుల వద్ద అక్రమంగా వసూలు చేసిన కమీషన్ తిరిగి రైతులకు ఇవ్వాలని, వారికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కుత్తుము లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి దువ్వాడ సంతోష్‌రామనాయుడు, వి.మోహనరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు కిక్కర ఢిల్లీ రావు, పోలాకి పాపారావు, రాపాక కూర్మారావు, మురిపింటి కుమార్‌రాజు, బొడ్డు జగన్, ఎర్ర వెంకటరావు పాల్గొన్నారు.



## క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

నరసన్నపేట, సెప్టెంబర్ 24(వార్త) : నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నియోజవర్గస్థాయి స్కూల్ గేమ్స్, గ్రిగ్స్ పోటీలను మంగళవారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఉత్తేజం కలుగుతుందన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రజా ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ అంటూ మోసం



బాధితుడు సన్యాసిరావు

నరసన్నపేట, సెప్టెంబర్ 24(వార్త): తామరాపల్లిలో గొద్దు సన్యాసిరావు ఇంటికి వెళ్లిన ఓ ఇద్దరు వ్యక్తులు ఉచిత గ్యాస్ అందిస్తామని, నమ్మబలికి ఆయనకు టోకరా ఇచ్చారు. సోమవారం నిండుగా ఉన్న గ్యాస్ సిలిండర్ తెస్తామని ఖాళీది తీసుకెళ్లిపోయారు. అయితే ఆ రోజు రాకపోవడంతో సదరు వృద్ధుడు లబోదిబో మంటూ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీనిపై గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు మాట్లా డుతూ మూడు రోజులుగా ఇలాంటి ఘటనలే జరిగాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# వంగరలో ముమ్మరంగా వాహన తనిఖీలు





వంగర, సెప్టెంబర్ 24(వార్త): వంగర ఎస్ఐ షేక్ శంకర్ మంగళవారం ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. వంగర హైస్కూల్ దగ్గరలో తిష్ట వేసి, వాహనాలకు అవసరమైన అన్ని రకాల పత్రాలు ఉన్నాయా.. లేదా అని పరిశీలించారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి ఆటో డ్రైవర్‌కు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.

రూల్స్‌కు విరుద్ధంగా వాహన చోదకులు వాహనాలు నడపవద్దని, వాహనాల్లో ఎలాంటి మత్తు పానీయాలు, పదార్థాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు వేగాన్ని తగ్గించి ప్రయాణాలు చేయాలన్నారు. సక్రమంగా పత్రాలు లేని వాహనచోదకులకు జరిమానాలు వేశారు.

ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ సన్యాసినాయుడు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మందస ఎంపీడీవో తిరుమలరావుకు బదిలీ



మందస, సెప్టెంబర్ 24 (వార్త): మందస ఎంపీడీవో వాయలపల్లి తిరుమల రావును బదిలీ చేస్తూ జిల్లా యంత్రాగం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలకు ముందు విజయనగరం జిల్లా జామి మండలానికి బదిలీపై వెళ్లిన తిరుమలరావు అనంతరం మందసకు వచ్చారు. సాధారణ బదిలీల్లో భాగంగా కంచిలి మండలానికి నియమితులయ్యారు. కాగా, మందస మండలానికి కవిటి మండలం నుంచి సూర్యనారాయణరెడ్డి ఎంపీడీవోగా రానున్నారు.

# 'జీవితాలను నాశనం చేసుకోవద్దు'






టెక్కలి, సెప్టెంబర్ 24(వార్త): జీవితం చాలా విలువైనదని, నిర్లక్ష్యంతో కూడిన ప్రమాదాలతో దానిని నాశనం చేసుకోవద్దని నేషనల్ టూరిస్ట్, సైక్లిస్ట్ సంతోష్ మిశ్రా సూచించారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు, నివారణ మార్గాలను వివరించారు. యువకులు రాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడంతో జరిగే ప్రమాదాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. టెక్కలి సబ్ ఇన్‌స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మోటార్ వెహికల్ చట్టాల గురించి తెలుసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు జాతీయ సేవా పథక దినోత్సవ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ బేపల సతీష్ కుమార్, ఎన్ఎస్ఎస్ పీవోలు వి. ల్యూక్‌పాల్, డి.వాసుబాబు, గొల్ల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన



జలుమూరు, సెప్టెంబర్ 24(వార్త) : టెక్కలిపాడు గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలను ఎంఈవో-2 ప్రసాదరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యా, బోధన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో సౌకర్యాలు, విద్యాభ్యాసంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.

## జాతీయ సదస్సు సమీక్షకుడిగా భమిడిపాటి

నరసన్నపేట, సెప్టెంబర్ 24(వార్త) : రాజమండ్రిలోని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఈ నెల 28న నిర్వహిస్తున్న జాతీయ సదస్సుకు సమీక్షకుడిగా భమిడిపాటి గౌరీశంకర్ ఎంపికయ్యారు. నరసన్నపేటకు చెందిన ఆయన ఓ ప్రైవేట్ కళాశాలలో తెలుగు విభాగాధిపతి పనిచేస్తున్నారు. కథ, వ్యాసం, కవిత ప్రక్రియలలో పద్దెనిమిది పుస్తకాలు ప్రచురించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.



# వ్యాయామ ఉపాధ్యాయుడికి సత్కారం



నరసన్నపేట, సెప్టెంబర్ 24(వార్త) : ఇటీవల జిల్లా స్థాయిలో వ్యాయామ విద్యలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన చల్ల రవికుమార్‌ను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మంగళవారం అభినందించారు.

నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఘనంగా సత్కరించారు. మరిన్ని ఉన్నత పదవులు అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామికి లైటింగ్ బోర్డ్ వితరణ

సారవకోట, సెప్టెంబర్ 24(వార్త): చీడిపూడిలో వెలసిన పోతులూరి వీంబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయానికి ఎలక్ట్రికల్ లైటింగ్ బోర్డును ఆ గ్రామానికి చెందిన కింతాడ లక్ష్మణరావు దంపతులు అందించారు. ఈ సందర్భంగా అర్చకులు కృష్ణారావు వారి కుటుంబం పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కళ్యాణార్థం పూజలు, హెూమాదికాలు జరిపారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మూఢనమ్మకాలను పారదోలండి

జలుమూరు, సెప్టెంబర్ 24(వార్త) : జలుమూరు మండలం లింగాలవలస జడ్పీ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్‌ను హెచ్‌ఎం ఉంగటి అప్పలసూర్య నారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూఢనమ్మకాలను పారదోలి శాస్త్రీయ సమాజం నెలకొలిపేందుకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణమూర్తి, విశ్వనాథం పాల్గొన్నారు.





పోలాకి , సెప్టెంబర్ 24(వార్త): తలసముద్రం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు సాంకేతికపరమైన, శాస్త్రపరమైన సలహాలను వ్యవసాయ శాఖ అందించడంతో పాటు అధిక దిగుబడి సాధించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. భూసారం పెంపొందించేలా పచ్చిరొట్ల ఎరువులు వినియోగాన్ని పెంచి, రసాయన ఎరువులు వినియోగాన్ని బాగా తగ్గించి ఆరోగ్యకరమైన పంటను ఉత్పత్తి చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయంలో డ్రోన్లు వినియోగాన్ని పెంచాలని రైతుల్ని కోరారు. కార్యక్రమంలో మాజీ కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ డోల జగన్, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి బలగ ప్రవీణ్‌కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గార, సెప్టెంబర్ 24(వార్త) : వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులు అందిపుచ్చుకుంటే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం గార మండలంలోని శాలిహుండంలో సర్పంచ్ కొంక్యాన ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు, సమగ్ర ఎరువుల యజమాన్యం, సమగ్ర పురుగుల యాజమాన్యం పద్ధతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయం అందించేలా రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రైతుల ఆదాయం గణనీయంగా పెంచాలన్నారు. సాగు రైతులకు వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు ఉన్న సందేహాలు నివృత్తి చేయాలని, సలహాలు, సూచనలు అందించాలన్నారు. వారానికి 4 గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. తూతూమంత్రంగా జరిపితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పొలం పొలుస్తోంది కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడీ శ్రీధర్, మండల కూటమి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాంకేతికతతోనే అధిక దిగుబడులు

### పొలం పిలుస్తోందిలో రైతులకు ఎమ్మెల్యేల సూచన అవగాహన పెంచుకోవాలని హితవు

నరసన్నపేట, సెప్టెంబర్ 24(వార్త) : లుకలాం, కామేశ్వరిపేట గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారిణి సునీత ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. రైతులకు నూతన పద్ధతిలో వ్యవసాయ సాగుపై అవగాహన కల్పించారు.



టెక్కలి, సెప్టెంబర్ 24(వార్త): వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక, సాంకేతిక విధానాలపై రైతులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉంటే అధిక రాబడి పొందవచ్చని సర్పంచ్ గురుబెల్లి చిన్నమనాయుడు అన్నారు. పోలవరంలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోందిలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సాగు ఖర్చులు తగ్గించి నాణ్యమైన దిగుబడి పెంపే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. సాగు రైతులకు వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు కూడా త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు. రైతుల సందేహాలు నివృత్తి చేయాలని, సలహాలు, సూచనలు అందించాలన్నారు. అనంతరం కరపత్రాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు మెట్ట చంద్రరావు, వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



## ఉరజాంలో 'ఇది మంచి ప్రభుత్వం'

పోలాకి, సెప్టెంబర్ 24(వార్త) : ఉరజాంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు మిరియపల్లి వెంకటప్పల నాయుడు మాట్లాడుతూ వందరోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల కంపత్రాలను స్థానికులకు అందజేశారు.



## ఇద్దరు హెూంగార్డులు సస్పెన్షన్

### *మరో ఐదుగురికి నోటీసులు * కొరడా ఝుళిపించిన ఎస్పీ మహేశ్వరరెడ్డి

**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు 24 (వార్త):** విధులకు డుమ్మా కొడుతున్న, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హెూంగార్డులపై జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి కొరడా ఝుళిపించారు. ఇద్దరు హెూంగార్డులను సస్పెండ్ చేయగా, మరో ఐదుగురిని నెల రోజులు పాటు సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వహించే కొంతమంది హెూంగార్డులు అడ్జస్ట్‌మెంట్ కింద విధులకు డుమ్మా కొడుతున్నట్టు, మరికొందరు విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్నట్టు ఎస్పీ దృష్టికి వచ్చింది. అటువంటి వారి జాబితాను ఇటీవల తెప్పించారు. 17 మంది హెూంగార్డులకు నోటీసులు కూడా జారీ చేశారు. అయినా వారి పనితీరులో మార్పు రాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే పెట్రోల్ బంకుల్లో హెూంగార్డుల విధులను కూడా రద్దు చేశారు. అయితే ఈ శాఖకు చెందిన ఓ అధికారి.. పోలీస్ పెట్రోల్ బంకులో హెూంగార్డులతో పనిచేయిస్తూ, ఔట్‌సోర్సింగ్ పేరిట ఇతరులు పనిచేస్తున్నట్టు చూపించి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టాడన్న విమర్శలు ఉన్నాయి. ఇది కూడా ఎస్పీ దృష్టికి వెళ్లినట్టు తెలిసింది. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపడితే అసలు నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని కొందరు హెూంగార్డులు చెబుతున్నారు.

## శ్రీవారి లడ్డు తయారీలో కల్తీ నెయ్యి దుర్మార్గం

**బీజేపీ నాయ కులు సిరిపురం**

పాతపట్నం, సెప్టెంబర్ 24(వార్త) : ప్రపంచ ప్రఖ్యాత తిరుమల పుణ్యక్షేత్రంలో శ్రీవారికి నైవేద్యంగా సమర్పించే మహాప్రసాదం లడ్డూను కల్తీ చేయడం దుర్మార్గమైన చర్య అని పాతపట్నం నియోజకవర్గ బీజేపీ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో లడ్డూ తయారీలో వినియోగించిన నెయ్యిలో గొడ్డు కొవ్వు, పంది కొవ్వు, చేప నూనె, సోయా, సన్ ఫ్లవర్ లాంటి ఇతర నూనెలు ఉన్నట్లు ఎన్డీడీబీ సీఏఎల్ఎఫ్ ల్యాబ్ నివేదికలో నిర్ధారణ అయ్యిందన్నారు. హిందువులు మహాప్రసాదంగా భావించే లడ్డూకు వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు కలపడం నీచమైన చర్య అని, ప్రతి హిందువు, ధర్మాన్ని పాటించే ప్రతీ వ్యక్తి దీన్ని ఖండించి పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. దీనికి బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు.



## వంద రోజుల్లో ప్రజలకు మంచి చేశాం

పాతపట్నం, సెప్టెంబర్ 24(వార్త) : రంకిని పంచాయతీ, భగంతర, బురికిపేటల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం చేపట్టారు. వంద రోజుల పాలనలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సలుగు గోవిందరాజులు, బరండి గోపాలరావు, సచివాలయ సిబ్బంది, రంకిని సెక్రటరీ, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పాతపట్నంలో రాజారాణి రైలుకు హాల్ట్ కల్పించండి

పాతపట్నం, సెప్టెంబర్ 24(వార్త) : పాతపట్నం రైల్వేస్టేషన్లో రాజారాణి ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ కల్పించాలంటూ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు మంగళవారం పాతపట్నం టీడీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. శ్రీకాకుళంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనను వారు కలిశారు. దీనిపై రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ హాల్టు కల్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ పాతపట్నం మండల అధ్యక్షుడు పైల బాబ్జి, పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, టీడీపీ నాయకులు అక్కంద్ర సన్యాసి, ఆర్.చలపతి, బుజ్జి పాల్గొన్నారు.



## అర్హులందరికీ పింఛన్లు




పలాస, సెప్టెంబర్ 24(వార్త) : అర్హులందరికీ పింఛన్లు ఇవ్వనున్నట్లు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాల్టీలోని 11వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి చంద్రశేఖర్ త్యాడి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి శిరీష ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత పాలకులు సున్నం కొట్టేసి బ్లీచింగ్ వేసినట్టుగా కలరింగ్ ఇస్తూ కాలం గడిపారే తప్ప ఎక్కడి చెత్త అక్కడే విడిచిపెట్టేశారని ఎద్దేవా చేశారు. మున్సిపాల్టీకి కూటమి ప్రభుత్వం రూ. 42 లక్షల పైచిలుకు నిధులను కేటాయించినట్లు చెప్పారు, ఈ సందర్భంగా చంద్రశేఖర్ త్యాడి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వేసవిలో తాగునీటికి అవస్థలు పడుతున్నామని, రైల్వే వంతెన నిర్వాసితులకు అన్యాయం జరిగిందని, పరిహారం విషయంలో స్పష్టత లేదని ఆమెకు వివరించారు. గత వైసీపీ పాలకుడు పట్టాల మాయాజాలం సృష్టించారని, 120 మందికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తానని చెప్పి రిక్తహస్తం చూపారని, కొంత మంది నిర్వాసితులు ఇతర ప్రాంతాలకు వలసపోయి దుర్భరజీవితాన్ని గడుపుతున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైల్వే వంతెన నిర్వాసితుల విషయమై అధికారులతో సమీక్షించి సత్వర న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని చెప్పారు. రానున్న వేసవిలో తాగునీటి కష్టాలను తీర్చాలని, అందుకు ఇప్పట్నుంచే ఆ కార్యాచరణ చేయాలని అధికారులను కోరారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు వంశధార నీటిని పలాస నియోజకవర్గానికి తీసుకువచ్చేందుకు ఎంతో సాయమందించారని చెప్పారు. గత వైసీపీ పాలకుడు రైతుకు చుక్క సాగునీరివ్వలేదని, కొండలను మింగేయడంలో ఉన్న శ్రద్ధ రైతులకు న్యాయం చేయడంలో లేదని ఎద్దేవా చేశారు. టీడీపీ హయాంలో హుదూద్ ఇళ్లను నిర్మిస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం లబ్ధిదారులకు ఇళ్లను అందజేయలేదని, మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో ఆ ఇళ్లకు మరమ్మతులు చేపట్టి, స్థలాలు, పొలాలు, ఇళ్లు లేని పేదలకు పూర్తిగా ఉచితంగా అందిస్తామన్నారు. టిడ్కో ఇళ్లకు రంగులేసి వైసీపీ నాయకులు కాలం గడిపారే తప్ప, ఎంపికైన లబ్ధిదారులపై శీతకన్ను వేశారన్నారు. అయితే అప్పట్లో డీడీలు చెల్లించి, తిరిగి తీసుకోకుండా ఉన్న లబ్ధిదారులకు ఖచ్చితంగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, గాలి కృష్ణారావు, కోట్ని దుర్గాప్రసాద్, దువ్వాడ శ్రీకాంత్, బడ్డ నాగరాజు, సప్ప నవీన్‌కుమార్, కొరికాన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట, సెప్టెంబర్ 24(వార్త) : నరసన్నపేట మేజర్ పంచాయతీలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ ఈ 100 రోజుల కూటమి పాలనలో రాష్ట్రం సంక్షోభం నుంచి సంక్షేమం వైపునకు అడుగులు వేస్తుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నయవంచన లేకుండా శ్రమిస్తున్నారని, ఈ వంద రోజులలో అనేక సంక్షేమ కార్యక్రమాలు కార్యరూపంలోకి వచ్చాయన్నారు.

దీపావళికి ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లతో పాటు రానున్న రోజుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఇది మంచి చేసే ప్రభుత్వం

● సంక్షోభం నుంచి సంక్షేమం వైపు అడుగులు వేస్తున్నాం ● టీడీపీ నేతలు ● ఇంటింటికీ సంక్షేమ కార్యక్రమాలు ● కరపత్రాల పంపిణీ



సారవకోట, సెప్టెంబర్ 24(వార్త): చీడిపూడిలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటరమణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. 100 రోజుల్లో చేసిన సంక్షేమాన్ని అభివృద్ధిని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని సీఎం అమలు చేస్తారని తెలిపారు. పంచాయతీ సెక్రటరీ సూర్యనారాయణ, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జలుమూరు, సెప్టెంబర్ 24(వార్త) : జనరంజక పాలనతో వంద రోజుల్లోనే ప్రభుత్వం ప్రజలకు చేరువైందని లింగాలవలస సర్పంచ్ దుంగ స్వామిబాబు అన్నారు. మంగళవారం ఆ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

మందస, సెప్టెంబర్ 24 (వార్త): కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వంద రోజుల్లో అద్భుత పాలన అందించిందని తెలుగుయువత అధ్యక్షుడు ముడ్డుంచి నవీన్‌కుమార్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు చౌదరి మురళీకృష్ణ అన్నారు. మందస మండలంలోని అంబుగాం పంచాయతీలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం పార్టీ న్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రంలో జరగబోయే అభివృద్ధి స్పష్టమైందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను అందించి, ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడం జరుగుతోందని, కొద్ది రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లను కూడా అందిస్తామన్నారు. ఇంటింటికీ వెళ్లిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లును అతికించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.





వంగర, సెప్టెంబర్ 24(వార్త) : వంగరలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు.

ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు బొత్స వాసుదేవ రావు నాయుడు మాట్లాడుతూ టీడీపీ ప్రజల కోసం, పేదల కోసం పుట్టిందని, ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్ర బాబు ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు.

ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం అనే స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం






# ఫార్మసిస్టులు.. ఔషధ సృష్టికర్తలు






*** ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులు ఫార్మసిస్టులే**

*** నేడు ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం**

**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 24 (వార్త):** ఆరోగ్యం పది కాలాలపాటు పదిలంగా ఉండాలంటే అందులో ఫార్మసిస్ట్ పాత్ర అత్యంత ప్రాధాన్యం. ప్రపంచవ్యాప్తంగా నానాటికి పెరిగిపోతున్న వ్యాధులను దృష్టిలో ఉంచుకొని దానికి తగినట్లు కొత్త మందులను తయారు చేయడం నివారణ మార్గాలు కనుగొనడంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం. ఔషధాల తయారీ వాటి నాణ్యత ప్రమాణంలో పర్యవేక్షించడం తగిన సాంకేతిక పరిజ్ఞానంతో ఔషధాలను నిల్వ చేయడం వ్యాధిగ్రస్తులకు మందుల వినియోగ విధానం పట్ల తగిన సూచనలు సలహాలు అందజేయడం, వాటి దుష్ఫలితాల పట్ల అవగాహన కల్పించడం లాంటి అనేక విషయాల్లో ఫార్మసిస్టు పాత్ర విస్మరించలేనిది. మానవారోగ్యం సురక్షితంగా ఉంచడంలో ఔషధాల పాత్ర ప్రధానమైనది. మారుతున్న కాలంలో అవసరానికి అనుగుణంగా ఔషధాలు తయారీ వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం ఔషధాల మీదనే ఆధారపడుతున్నారు. ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చిన ఏదో ఒక మందును వాడడం పరిపాటి అయిపోయింది. అలాంటి ఔషధాలను తయారు చేసే వారిని ఫార్మసిస్టులు అంటారు. వారు ఔషధ సృష్టికర్తలు, వారి కఠోర శ్రమ ప్రయత్నాల ఫలితమే ప్రజారోగ్య పరిరక్షణ. వారి అమూల్యమైన సేవలను ప్రజలకు ప్రభుత్వాలకు గుర్తు చేయడానికి ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ ప్రతి సంవత్సరం వివిధ కార్యక్రమాలు చేపడుతుంది. ఔషధ రంగంలో వీరి పాత్రను ప్రతిబింబిస్తూ ప్రతి ఏటా సెప్టెంబర్ 25న ఫార్మసిస్టుల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ప్రస్తుత రోజుల్లో ఆరోగ్యం అంటే అందరికీ మోజు. ఆరోగ్యం బాగుండాలని ప్రతి ఒక్కరూ నానా పాటులు పడుతుంటారు. ప్రపంచాన్ని గడగడ లాడించిన కరోనా సమయంలో జనాలు చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఏ చిన్న పాటి రోగం వచ్చిన వెంటనే మెడిసిన్స్ తీసుకుంటారు. అయితే అంత భయంకరమైన కరోనా వైరస్ నిర్మూలనకు వ్యాక్సిన్ కనుగొన్నది కూడా ఫార్మసిస్ట్‌లే. అందుకే ఎప్పుడూ ఫార్మసిస్టు రెండో వైద్యుడుగా గుర్తించబడతాడు. ఫార్మసిస్ట్ రోగులకు కావాల్సిన మందులను ఏ రోగికి ఎంత మోతాదులో మెడిసిన్ కావాలో నిర్ధారిస్తాడు. మందుల వలన రియాక్షన్ కలగకుండా మార్గ నిర్దేశాలు చేస్తాడు. ప్రపంచంలో ప్రతి ఒక్క రోగికి అందరికీ సురక్షితమైన సమర్థవంతమైన మందులు అందించేందుకు అనుక్షణం ఆరాటపడతారు. అందుకే ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం రోజున ఫార్మసిస్టులకు ప్రత్యేక రోజుగా నిలిచిపోతుంది. ఫార్మసిస్టులు సాంప్రదాయంగా అచ్చం వేద్యుడిలాగే తెల్ల కోటు ధరించి మందులు పంపిణీ చేసే ఆరోగ్య సంరక్షణ నిపుడిలా భావించవచ్చు. కొన్ని దేశాల్లో రోగి వ్యాధిని గుర్తించి ఔషధాన్ని సిఫారసు చేసే అధికారం కూడా ఫార్మసిస్టులకు ఉంది. కానీ మన దేశంలో పరిస్థితి దీనికి భిన్నంగా ఉంది.



## ఔషధాల తయారీలో ఫార్మసిస్టులదే కీలకపాత్ర

ప్రపంచ వ్యాప్తంగా నానాటికి పెరిగిపోతున్న కొత్త కొత్త వ్యాధులను వైరస్‌లను దృష్టిలో పెట్టుకొని దానికి తగినట్టుగా కొత్త మందులను తయారు చేయడం, నివారణ మార్గాలు కనుగొనడంలో ఫార్మసిస్టులు పాత్ర కీలకం. ఔషధాన్ని ఏ మోతాదులో ఎలా వినియోగించుకోవాలో ఫార్మసిస్ట్ లే అవగాహన కల్పించగలరు. వైద్యులకు రోగికి మధ్య ఒక సంధానకర్తగా వ్యవహరించి ప్రజారోగ్య పరిరక్షణలో తమ భూమికను బాధ్యతాయుతంగా ఫార్మసిస్టు నిర్వహిస్తాడు.

**– డాక్టర్ ఒ.పరిమళ, నౌపడ పిహెచ్సి వైద్యాధికారిణి**



## సమాజం ఫార్మసిస్టులకు రుణపడి ఉంది

సృష్టికి మూలం బ్రహ్మ అయితే ఆ సృష్టిలో ఉండే జనుల ఆరోగ్యంగా బతకడానికి మందుల రూపంగా, వ్యాక్సిన్ రూపంగా సృష్టిస్తున్న బ్రహ్మలు ఫార్మసిస్టులే. కోవిడ్ మహమ్మారి నుండి జనులను రక్షించే దేవుళ్ళు కూడా ఫార్మసిస్టులే. నవజాతి శిశువులను వ్యాధి భారీ నుండి తప్పించుకోవడానికి వారికి ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాక్సిన్ రూపంలో కనుగొన్నది కూడా ఫార్మసిస్టులే. వారికి సమాజం ఎప్పుడూ రుణపడి ఉంటుంది.

**– డాక్టర్ నందిని, నౌపడ పీహెచ్సీ వైద్యాధికారిణి**

## ఫార్మసీ విద్యార్థులకు అనేక ఉపాధి అవకాశాలు



ఫార్మసీ విద్యార్థులకు అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయి. ప్రతి ఒక్క విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్స్ ను అభివృద్ధి పరుచుకొని ఫార్మా రంగంలో గల ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి. ఔషధ నిపుణులు , ఆరోగ్య సంరక్షణ నిపులపై రోగులకు అధిక నమ్మకం ఉన్నప్పుడు వారు చికిత్సకు బాగా స్పందిస్తారు. ఔషధాలు వాటి దుష్ప్రభావాలు చలన శీతల విషపూరితనం గురించి ఫార్మసిస్టులకు సమర్థవంతమైన జ్ఞానం ఉంటుంది. కోవిడ్ సమయంలో ఫార్మసీలు వ్యాక్సిన్ తయారు చేయడంతో పాటు కోల్డ్ చైన్ నిర్వహణలో ప్రత్యేక పాత్ర పోషించి గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఫార్మసిస్టులను ప్రభుత్వం వైద్యాధికారుల గౌరవం అందిస్తుంది. అంతేకాకుండా ఆస్పత్రులలో కీలక పోస్టుగా ఫార్మసిస్ట్ ఉన్నారు

**– రేజేటి సుబ్రమణ్యం, అధ్యక్షుడు, శ్రీకాకుళం ఫార్మసిస్ట్ అసోసియేషన్**




## ఫార్మసిస్ట్ తెర వెనుక వైద్యుడు



వ్యాధిని గుర్తించి దానికి తగిన మందు సూచించేవాడు వైద్యుడు అయితే, తెర వెనక వైద్యుడుల ఔషధ ఎంపిక, మోతాదు వినియోగ విధానం అవగాహన కల్పించేది ఫార్మసిస్ట్. ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడంలో ఫార్మసిస్టులు పాత్ర విస్మరించలేనిది. ఆరోగ్యం అందించడం కోసం ఫార్మసిస్టులు అహర్నిశలు పాటుపడుతున్నారు. వరల్డ్ ఫార్మసిస్ట్ డే సందర్భంగా ఫార్మసిస్టులకు శుభాకాంక్షలు.

**– డాక్టర్ సుధీర్, దండుగోపాలపురం పిహెచ్సి వైద్యాధికారి**

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413